manachourasta

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 01 | సంచిక : 227 | బుధవారం | 19.02.2025




2 లో

### లింగ నిర్ధారణ పరీక్షలు

## చట్ట వ్యతిరేకం

- భ్రూణ హత్యలకు పాల్పడితే కఠిన చర్యలు
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట వ్యతిరేకమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో మహిళా, శిశు, వయోవృద్ధులు, దివ్యాంగుల శాఖ (మహిళా శక్తి - సామర్థ్య, మహిళా సాధికారత కేంద్రం(డీహెచ్ఈడబ్ల్యూ), వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో బేటీ బచావో, బేటీ పడావో పదేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా డీసీపీ రాజమహేంద్ర నాయక్ తో కలిసి కలెక్టర్ పీసీ అండ్ పీఎన్డీటీ యాక్ట్ - 1994పై ఐసీడీఎస్ సూపర్ వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశాలకు ఓరియెంటేషన్ సదస్సును నిర్వహించారు.

- మన చౌరాస్తా, జనగామ



### ప్రమాద బీమాతో

## జర్నలిస్టులకు భరోసా

- పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష

3 లో

Krishav Sai's
1st Birthday

Our little bundle of joy is turning ONE! Come celebrate with us as we make beautiful memories on his special day.



Invited By :
Bingi Bhasker & Varshini

On Wednesday, 19th February
12:30PM Onwards

Venue:
Chemist Bhavan, Opp Collector Office,
Suryapet Rd, Jangoan.

General News




# లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట వ్యతిరేకం

- **భ్రూణ హత్యలకు పాల్పడితే కఠిన చర్యలు**
- **జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జనగామ, మన చౌరాస్తా :** లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట వ్యతిరేకమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో మహిళా, శిశు, వయోవృద్ధులు, దివ్యాంగుల శాఖ (మహిళా శక్తి సామర్థ్య, మహిళా సాధికారత కేంద్రం (డీహెచ్ ఈ డబ్ల్యూ), వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో బేటీ బచావో, బేటీ పడావో పదేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా డీసీపీ రాజమహేంద్ర నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పీసీ అండ్ పీఎన్డీటీ యాక్ట్ 1994పై ఐసీడీఎస్ సూపర్ వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశాలకు ఓరియెంటేషన్ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో పీసీ అండ్ పీఎన్డీటీ యాక్ట్ 1994ను సరిగ్గా అమలు చేయాలన్నారు. పీసీ అండ్ పీఎన్డీటీ యాక్ట్ ప్రకారం భ్రూణ హత్యలు చట్టరీత్యా నేరమని అన్నారు. ఈ చట్ట ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన వారికి 3 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.10,000 జరిమానా విధించడం జరుగుతుందన్నారు. అలాగే ఈ చర్యల పట్ల ప్రోత్సహించిన వారికి, సహకరించిన వారికి 5 ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ. 50 వేల జరిమానా విధించడం జరుగుతుందని వివరించారు. గ్రామ, మండల స్థాయిలో ప్రజలకు లింగ నిష్పత్తిపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో ఎక్కడా కూడా లింగ నిర్ధారణ పరీక్షలు జరగకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి ఆసుపత్రిలో, స్కానింగ్ సెంటర్లలో ఫ్లెక్సీలు, బోర్డులు ఏర్పాటు చేసి ఈ చట్టంపై ప్రజలకు స్పష్టంగా తెలియజేస్తూ అవగాహన కల్పించాలన్నారు. అదే విధంగా పీవోలు, డిప్యూటీ డీఎంహెచ్ఓలు ప్రతి ఆసుపత్రిని, జిల్లాలో గల మొత్తం 21 స్కానింగ్ సెంటర్లను సందర్శించి, పరిశీలించాలని ఆదేశించారు. ఎవరైనా ఈ చట్టాన్ని అతిక్రమిస్తే చట్టపరమైన (ఐపీసీ ప్రకారం కూడా) కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతకుముందు పీసీ అండ్ పీఎన్డీటీ యాక్ట్ 1994పై అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశాలు, తదితరులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం జిల్లాలో ఎక్కడైనా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే వారు, భ్రూణ హత్యలు చేసే వారి గురించి ఫిర్యాదు చేయడానికి మహిళా హెల్ప్ లైన్ నంబర్ 181, అలాగే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 నంబరులో సంప్రదించాలని కలెక్టర్ కోరారు. అదే విధంగా సమాచారాన్ని సీల్డ్ కవర్ ద్వారా పోలీసు అధికారులకు, తమకు ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదుదారుడి పేరును బయటకు రానివ్వమని, ఎలాంటి భయాలకు గురికావొద్దని, ఈ విషయమై సమాచారం ఇచ్చిన వారికి రూ. 10 వేల నజరానా ఇస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, డీఎంహెచ్ఓ మల్లికార్జున్ రావు, డిప్యూటీ డీఎంహెచ్ఓ శ్రీదేవి, మహిళా సాధికారత కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ హెచ్. శారద, ప్రోగ్రామింగ్ అధికారి రవీందర్ గౌడ్, సీడీపీఓలు, ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి 10/10 సాధించాలి



జాఫర్గఢ్, మన చౌరాస్తా : విద్యార్థులు 10వ తరగతిలో 10/10 సాధించి ప్రతిభ చూపాలని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్ విద్యాశాఖ అధికారులతో కలిసి జాఫర్ గఢ్ మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ గురుకులాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటిస్తూ భోజనం చేశారు. భోజనం పై వారి అభిప్రాయాలను ఆడిగితెలుసుకున్నారు. పరీక్షల సమయం దగ్గర పడుతున్నందున శ్రద్ధగా చదువుకోవాలని సమయాన్ని వృథా చేయరాదని తెలిపారు. పరీక్షలు మన ప్రతిభను పట్టం కట్టేవని భయాందోళన తగదని భరోసా ఇచ్చారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే చెప్పాలన్నారు. విద్యపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. ఉన్నత విద్యకు ఇప్పటి నుంచే మార్గనిర్ధేశనం చేసుకోవాలని, ప్రణాళికతో విద్య నభ్యసిస్తూ అనుకున్న లక్ష్యాలు సాధించాలన్నారు. సందేహాలుంటే ఉపాధ్యాయుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలన్నారు. అంతకుముందు వంటగదిని సందర్శించి గుడ్లు, కూరగాయలను పరిశీలిస్తూ, నాణ్యమైనవి తెప్పించాలన్నారు. వంట గదిని పరిశుభ్రంగా ఉంచాలని నిర్వాహకులకు సూచిస్తూ, అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ వెంట జిల్లా విద్యా శాఖ అధికారి రమేష్, ఎంపీడీఓ, గురుకులం అధ్యాపకులు, సిబ్బంది ఉన్నారు.



# సబ్‌జైల్‌ను సందర్శించిన సౌమ్య మిశ్రా

**జనగామ క్రైం, మన చౌరాస్తా :** జనగామ సబ్ జైల్‌ను డైరెక్టర్ జనరల్ ఆఫ్ తెలంగాణ ప్రిజన్స్ అండ్ కరక్షనల్ సర్వీసెస్ డా. సౌమ్య మిశ్రా మంగళవారం సందర్శించారు. జైలు పర్యటనలో భాగంగా ఖైదీల యోగ క్షేమాలు, న్యాయ పరమైన సమస్యలని అడిగి తెలుసుకున్నారు. ఖైదీలకు సరైనా వసతులు అందుతున్నాయో లేదో తెలుసుకున్నారు. జైలు యొక్క సెక్యూరిటీని పరిశీలించారు. ఎల్లవేళల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్శనలో డీఐజీ, ప్రిజన్స్ వరంగల్ రేంజ్ సంపత్, డీసీపీ రాజమహేంద్ర నాయక్, జైలర్ రామకృష్ణ, జనగామ సీఐ దామోదర్ రెడ్డి, సబ్ జైలు సూపరింటెండెంట్ పి.కృష్ణకాంత్ పాల్గొన్నారు.



# ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు

**స్టేషన్ ఘన్ పూర్, మన చౌరాస్తా :** జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని పద్మావతి గార్డెన్స్ లో నేడు జరగనున్న శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాల ఏర్పాట్లను అధికారులు కమిటీ సభ్యులు మంగళవారం పరిశీలించారు. ఉత్సవ కమిటీ కన్వీనర్, డీఆర్డిఓ వసంత, స్టేషన్ ఘన్ పూర్ ఆర్డీవో వెంకన్న, ఎంఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్ఐలు శ్రీకాంత్, సతీష్ నియోజకవర్గ లంబాడ నాయకులు రాజేష్ నాయక్, కొర్ర వెంకటేష్ నాయక్, స్వామి నాయక్, రమేష్ నాయక్, శ్రీను నాయక్, చిరంజీవి నాయక్, హుస్సేన్ నాయక్ తదితరులు ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించారు.

# మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలపై సమీక్ష

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** మండలం సిద్దలగుట్ట స్వయంభు శ్రీసిద్దేశ్వర స్వామి దేవస్థానంలో 24 నుంచి 27 వరకు జరుగు మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల గురించి జనగామ కలెక్టర్ రిజ్వాన్ భాషా ఆదేశాల మేరకు ఆలయ చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, కార్యనివాహణాధికారి చిందం వంశీ ఆధ్వర్యంలో మంగళవారం సమీక్ష నిర్వహించారు. ప్రధాన పూజారి ఓం నమశ్శివాయ మండల తహసీల్దార్ ప్రకాష్, ఎంపీడీవో నర్మెట, సీఐ అబ్బయ్య, మండల విద్యుత్ డిపార్ట్మెంట్ ఏఈ, హెల్త్ డిపార్ట్మెంట్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ ఆలయ ధర్మకర్తలు, నిమ్మ కరుణాకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, శివ రాములు, రాములు గౌడ్, రాజయ్య గౌడ్, దేవస్థాన సిబ్బంది అర్చకులు ఈ కార్యక్రమంలో పాల్గొని బ్రహ్మోత్సవాల గురించి చర్చించారు.

Local News



# ప్రమాద బీమాతో జర్నలిస్టులకు భరోసా

- పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష
- టీఎస్ జేయూ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఉచిత ప్రమాద బీమా పత్రాలు అందజేత

**పెద్దపల్లి, మన చౌరాస్తా :** జర్నలిస్టులందరికీ వ్యక్తిగత ప్రమాద భీమా తప్పనిసరి అని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. టీ.ఎస్.జే.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పెద్దపల్లి టీఎస్ జేయు యూనియన్ సభ్యులందరికీ ఐదు లక్షల ఉచిత ప్రమాద బీమా సౌకర్యాన్ని అందజేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో దీనికి సంబంధించిన బీమా పత్రాలను జిల్లా కలెక్టర్ శ్రీహర్ష చేతుల మీదుగా సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నిత్యం విధి నిర్వహణలో భాగంగా ఎంతో మంది జర్నలిస్టులు ప్రమాదాలకు గురై ఇబ్బందులు పడుతుంటారు. ఆ సమయంలో వీరికి ప్రమాద బీమా ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. టీఎస్ జేయూ ఆధ్వర్యంలో జర్నలిస్టులందరికీ ప్రమాద బీమా కల్పించడం నిజంగా అభినందించదగ్గ విషయం అన్నారు. కార్యక్రమంలో టీఎస్ జేయు సహాయ కార్యదర్శి రావుల నరేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆవునూరి సంపత్ లతో పాటు జిల్లా నూతన కమిటీ బాధ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన టీఎస్‌జేయూ జిల్లా కమిటీని కలెక్టర్ తో పాటు జిల్లా అధికారులు అభినందించారు.

### పెద్దపల్లి జిల్లా కమిటీ ఇదే..

తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టీఎస్ జే యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని రాష్ట్ర జాయింట్ సెక్రటరీ లు రావుల నరేష్, ఆవునూరి సంపత్ లు ప్రకటించారు.

అధ్యక్షుడిగా బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా కారెంగుల సురేష్, కోశాధికారిగా ఇజ్జగిరి వెంకటేష్, ఉపాధ్యక్షులుగా కొయ్యల రాజమల్లు, పరకాల లక్ష్మీనారాయణ గౌడ్, సహాయ కార్యదర్శులుగా తోట సతీష్, దాసరి వెంకట్, కన్నూరి హరీష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీలుగా కండె రవీందర్, కలువల రవికుమార్, ఈసీ మెంబర్లుగా తాంబూరి తిరుమలేష్, కె రాజేందర్, సంకే రాజు, కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు.



# నిత్యవసర వస్తువు ధరలు తగ్గించాలి

**జనగామ, మన చౌరాస్తా :**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను ప్రజా బడ్జెట్ గా మార్చి ప్రజల్ని ఆదుకోవాలని వామపక్ష పార్టీలు రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేయాలని పిలుపు నివ్వగా జనగామ జిల్లా కేంద్రంలో సీపీఐ, సీపీఎం వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నెహ్రూ పార్క్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆయా పార్టీల పట్టణ కార్యదర్శులు సొప్పరి సోమయ్య, జోగు ప్రకాష్ అధ్యక్షత జరిగిన సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న మాట్లాడుతూ ఫిబ్రవరి 1న కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ ప్రజలపై భారాలు వేసి కార్పోరేట్ శక్తులకు దేశాన్ని దోచిపెట్టే విధంగా ఉందన్నారు. ఇది ప్రజా బడ్జెట్ గా లేదన్నారు. కరోనాతో ప్రజల జీవన ఆర్థిక పరిస్థితి చాలా తగ్గిపోయిందన్నారు. ఇలాంటి క్రమంలో ధరలు తగ్గించి భారాలు తగ్గించి, ఉపాధి అవకాశాలు పెంచి విద్యా, వైద్యం ఫ్రీగా అందించి ఆదుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం ప్రజలకు బాధలు పెంచే విధంగా బడ్జెట్ ఉందన్నారు. ఇప్పటికైనా బడ్జెట్ ప్రజల్ని ఆదుకునే విధంగా సవరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు అహల్య, సాంబరాజు, యాదగిరి, బొట్ల శేఖర్, బూడిద గోపి, సుంచు విజేందర్, పి.ఐలయ్య, గుర్రం మధు, బెజగం చంద్రయ్య, జయకృష్ణ, బి.వెంకటరెడ్డి, బి.వెంకట మల్లయ్య, మిట్టా, డి.సుమ, ఆర్య, కనకచారి, పి.సుగుణ, ఏం.బీరయ్య, టి.ఆనందం, మహేందర్, సుధాకర్, సౌందర్య, ఉపేందర్, శివ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామీణ వైద్యులు తరలి రావాలి

**బచ్చన్నపేట, మన చౌరస్తా :** గ్రామాల్లో ఆరోగ్యం బాగాలేకున్నా, ఒంట్లో నలతగా ఉన్నా ముందుగా గుర్తుకు వచ్చేది ఆర్.ఎం.పి డాక్టరే. ఇటువంటి సమయంలో ఆరోగ్యం మెరుగుపడేందుకు కనిపించని దేవుడి కంటే ముందు ఆర్.ఎం.పి డాక్టర్‌నే రోగులు మొక్కుతుంటారు. గ్రామీణ ప్రాంతాలలో ఉండే ప్రజలు ఆయా గ్రామాలలో వైద్యంచేసే ఆర్ఎంపీలనే డాక్టర్లుగా భావించి వైద్యం చేయించుకోవటం పరిపాటిగా మారింది. గ్రామీణ ప్రాంతాలలో ఉండే గ్రామీణ వైద్యుల ఆత్మ గౌరవ మహాసభకు తరలి వెళ్తున్న బచ్చన్నపేట ఆర్ఎంపి, పిఎంపి గ్రామీణ వైద్యులు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 75 వేల మంది ఆర్ఎంపీ, పీఎంపీలు ఉన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక వైద్యసేవలందిస్తూ ప్రజలతో నేరుగా సంబంధాలు కలిగి ఉంటారు. వీరి సమస్యలను పరిష్కరించాలని నేడు హైదరాబాద్‌లోని ధర్నా చౌక్ లో నిర్వహించిన గ్రామీణ వైద్యుల ఆత్మీయ సభ విజయవంతం చేయాలని పేర్కొన్నారు. వైద్యుల సంఘం అధ్యక్షులు బండారి అంజనేయులు, గౌరవ అధ్యక్షులు బైరగోని కనకయ్య గౌడ్, ఉపాధ్యక్షులు ఉమామహేశ్వర్, సెక్రెటరీ చక్రపాణి, కోశాధికారి ప్రసాద్, భాస్కర్, అభినయ్, రామనాథం, కృష్ణమూర్తి, రాజు, రాము, దేవదాసు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# నీలం మధుకు స్వాగతం

**నల్లగొండ, మన చౌరాస్తా :** తెలంగాణ రాష్ట్రంలో రెండవ అతిపెద్ద జాతరగా భావించే పెద్దగట్టు (గొల్ల గట్టు) జాతరకు మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ) సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు కోల కరుణాకర్ ముదిరాజ్, ముదిరాజ్ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ముదిరాజుల యూత్ ఐకాన్ , మెదక్ కాంటెస్ట్ ఎంపీ నీలం ముదిరాజ్, మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ ముఖ్య అతిథిలుగా జాతరకు విచ్చేశారు. ఈ సందర్భంగా వారు లింగమంతుల స్వామి దర్శనం చేసుకొని మొక్కులు చెల్లించారు. వారికి మెపా రాష్ట్ర కార్యదర్శి దాసరి వీరన్న, నల్గొండ జిల్లా అధ్యక్షుడు కట్ల సైదులు, మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెట్టి యాకయ్య తదితరులు ఘన స్వాగతం పలికారు.

# గురుకులాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ రోహిత్

**స్టేషన్ ఘన్ పూర్, మన చౌరాస్తా :** జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ మండల కేంద్రం పల్లగుట్ట క్రాస్ రోడ్డులోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాలను జిల్లా అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పిల్లల భోజనాలు మెనూ ప్రకారంగా పెడుతున్నారా ? క్వాలిటీ ఉందా ? వంటశాల, భోజనశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నాయని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు గురుకులంలో ఉన్న పిల్లలకి టైంకి క్వాలిటీ భోజనం పెట్టాలని ఆదేశించారు. ఆయన వెంట తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎమ్మార్ఐ శ్రీకాంత్, ప్రిన్సిపాల్ ఇతర సిబ్బంది ఉన్నారు.

## మాజీ కౌన్సిలర్ పాండుకు సన్మానం



**జనగామ టౌన్, మన చౌరాస్తా :** భగత్ సింగ్ విగ్రహావిష్కరణకు కృషి చేసిన జనగామ 15వ వార్డు మాజీ కౌన్సిలర్ మారబోయిన పాండు యాదవ్ జనగామ భగత్ సింగ్ యూత్ సభ్యులు మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు మంతెన మణికుమార్, పట్టణ అధ్యక్షులు అర్జున్ సింగ్ వంగ భీమ్ రాజు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన భగత్ సింగ్ విగ్రహాన్ని జనగామ పట్టణంలో ఏర్పాటు చేసేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధి కొయ్యడ రవి, సుదర్శన్, మల్యాల రాజు, మద్దెల కార్తీక్, భగవత్ రెడ్డి, బింగి నరసింహులు, లకన్ సింగ్, బంటి చందు తదితరులు పాల్గొన్నారు.

## అంజయ్య మరణం వ్యాపార రంగానికి తీరని లోటు


**జనగామ, మన చౌరాస్తా :** జనగామ పట్టణానికి చెందిన చిట్టిమల్లె అంజయ్య గుప్తా వయోభారంతో కుమారుడు శ్రీనివాస్ గుప్తా ఇంట్లో మరణించారు. మంగళవారం ఉదయం ఉదయం ఆయన పార్థివదేహాన్ని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డితో పాటు పలువురు నాయకులు సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంజయ్య జనగామ పట్టణంలో గత 50 సంవత్సరాలుగా ఫర్టిలైజర్ షాపులు నిర్వహణ చేస్తూ జనగామ ప్రాంత రైతులకు విశేషమైన సేవలు అందించారు. రైతుల పంట పొలాలకు మేలి రకమైన విత్తనాలను నాణ్యమైన మందులను అందించే దాంట్లో రాజీలేకుండా విశిష్ట కృషి చేశారు. అలాగే వారి కుమారులు శ్రీనివాస్, శ్రీధర్ సత్య నారాయణ స్వామి సంపద ఫర్టిలైజర్ల ద్వారా నేడు రైతులకు సేవలు అందిస్తు వారి ఆశయ బాటలో నడుస్తున్నారని తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు సీపీఎం పార్టీ పక్షాన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఎర్రి అహల్య, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, సుంచు విజయేందర్, బొట్ల శేఖర్ పరామర్శించిన వారిలో ఉన్నారు.



## సిద్ధులగుట్ట చరిత్రపై కరపత్రం

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :**

స్వయంభూ సిద్ధేశ్వర స్వామి క్షేత్ర చరిత్రపై తన పరిశోధనాత్మక వ్యాస సంకలన కరపత్రాన్ని దేవస్థానంలో ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ మోహనకృష్ణ భార్గవఆవిష్కరించారు. స్థానిక క్షేత్రాల చరిత్రను, వైభవాలను వ్యాప్తి చేసి వాటి అభివృద్ధి కోసం కృషి చేయడం మనందరి బాధ్యత అని ప్రముఖ సామాజిక కవి, రచయిత, ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ ఎక్కలదేవి మోహనకృష్ణ భార్గవ అన్నారు. మంగళవారం కొడవటూరు గ్రామంలోని సిద్ధులగుట్ట క్షేత్రంలోని శ్రీ స్వయంభూ సిద్ధేశ్వరాలయంలో సిద్ధాశ్రమం సుధానంద స్వామి, దేవస్థాన ప్రధానార్చకులు ఓం నమఃశివాయ, ఎంఆర్ఓ ప్రకాష్ రావ్, సీఐ ఎమ్ అబ్బయ్య, ఆలయ ఈవో చిందం వంశీ, ఎంపీడీవో మల్లికార్జున్, ఆలయ చైర్మన్ అందాల మల్లారెడ్డి, చరిత్ర పరిశోధకులు, కవులు, రచయితలు, దేవాదాయ శాఖ అధికారులు, విశ్వహిందూ పరిషత్ సభ్యులు, వివిధ హిందూ సంఘాల ప్రతినిధుల సమక్షంలో మోహనకృష్ణ భార్గవ రచించి ప్రచురించిన విశ్లేషణాత్మక పరిశోధన వ్యాస సంకలనాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మోహనకృష్ణ మాట్లాడుతూ.. ఒకనాడు శతాబ్దాల చరిత్ర కలిగిన గొప్ప శైవ మహాక్షేత్రంగా, జానపద సంస్కృతులకు, రుషిపరంపరాగత సాంప్రదాయాలకు నెలవై యోగుల తపోవనంగా, కాకతీయుల కాలంలో ఆధ్యాత్మిక కేంద్రంగా వెలుగొందిన సిద్ధులగుట్ట నేడు ఆదరణ, గుర్తింపు, అభివృద్ధి పొందలేక పోతున్నదని అన్నారు. పర్యాటక కేంద్రానికి కావలసిన భౌగోళిక వనరులు, ఆధ్యాత్మిక క్షేత్రానికి కావలసిన వాతావరణం అన్నిటిని కలిగివున్నప్పటికీ పట్టణానికి దూరం కావడం, సిద్ధులగుట్ట చరిత్ర అనేక శాసనాలను, ప్రాచీన ఆధారాలను, ఆనవాళ్లను, నిర్మాణాలను కోల్పోవడం, మౌఖికంగా గానీ, రచనల ద్వారా గానీ ప్రజల్లోకి చేరలేకపోవడం వల్ల అభివృద్ధికి దూరమైందన్నారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ మండల ప్రముఖ్ కొత్తపల్లి రాజయ్య, జనగామ నగర ప్రముఖ్ డా.అంబటి బాలరాజు, జిల్లా సహాయ కార్యదర్శి చిలువేరు హర్షవర్ధన్, సాంస్కృతిక విభాగ్ మాదాసు రాజేశ్వర్ భార్గవ, చక్రాల పోచన్న, కవి నక్క సురేష్, అర్చకులు సదాశివ, డా.ఝాన్సీ, రూప చైతన్య తదితరులు పాల్గొన్నారు.


'మన చౌరాస్తా' తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తి స్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'మన చౌరాస్తా' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9676400812

# ఆ కండీషన్స్‌తో హిట్స్ కోల్పోయా!

**- మృనాల్ ఠాగూర్**

మొదటి సినిమాతోనే భారీ విజయాన్ని అందుకుని ఇండస్ట్రీలోనే సెన్సేషన్ అయ్యింది. అయితే కెరీర్ తొలినాళ్లల్లో తన తల్లిదండ్రులు పెట్టిన కండిషన్ వల్ల ఎన్నో సినిమా ఆఫర్స్ కోల్పోయానని తెలిపింది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా? హీరోయిన్ మృణాల్ ఠాకూర్. సీతారామం సినిమాతో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమైంది. 2022లో విడుదలైన ఈ మూవీ భారీ విజయాన్ని సాధించింది. ఈ సినిమాతో పాన్ ఇండియా లెవల్లో గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత హాయ్ నాన్న, ఫ్యామిలీ స్టార్ వంటి చిత్రాల్లో నటించింది. కాలేజీ రోజుల్లోనే మరాఠీ సీరియల్లో నటించింది మృణాల్. ఆ తర్వాత హిందీలో మరిన్ని ఆఫర్స్ అందుకుంది. ఆ తర్వాత హలో నందన్ సినిమాతో వెండితెరకు పరిచయమైంది. రాహుల్ జాదవ్ దర్శకత్వం వహించిన మరాఠీ భాషా చిత్రంలో ఆమె కథానాయికగా అరంగేట్రం చేసింది. ఈ సినిమా తర్వాత మరిన్ని ఆఫర్స్ అందుకుంది. ఈ క్రమంలోనే కెరీర్ తొలినాళ్లల్లో ఎన్నో ఆఫర్స్ కోల్పోయిందట. గతంలో ఓ ఇంటర్వ్యూలో మృణాల్ మాట్లాడుతూ.. తాను ఎన్నో హిట్ మూవీస్ కోల్పోయానని తెలిపింది. కెరీర్ తొలినాళ్లల్లో తాను రొమాంటిక్ సీన్లలో నటించనని తన తల్లిదండ్రులు షరతు పెట్టారని.. దీంతో తాను చాలా హిట్ మూవీస్ కోల్పోయానని తెలిపింది. నటి కావాలనే తన కల చెదిరిపోతుందనే భయంతో ఆమె తన తల్లిదండ్రులతో మాట్లాడి.. రొమాంటిక్ చిత్రాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిపింది. ప్రస్తుతం మృణాల్ పూజా మేరీ జాన్, హై జవానీ తో ఇష్క్ హోనా హై, సర్దార్ సన్ 2, తుమ్ హై తో , డకోయిట్: ఎ లవ్ స్టోరీ వంటి చిత్రాల్లో నటిస్తున్నారు. ప్రస్తుతం ఆమె 'డగోయిట్: ఎ లవ్ స్టోరీ' చిత్రంలో యాక్షన్ హీరోయిన్‌గా నటిస్తోంది. మొదట్లో ఈ సినిమాలో నటి శ్రుతి హాసన్ నటించాల్సి ఉంది. కానీ కొన్ని సమస్యల కారణంగా ఆమె ఆ ప్రాజెక్ట్ నుండి తప్పకుంది. అడివి శేష్ హీరోగా నటిస్తున్న ఈ సినిమాను నూతన దర్శకుడు షానిల్ డియో దర్శకత్వం వహిస్తున్నారు.

